

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం । 23 । ఏప్రిల్ । 2026


# అన్నయ్యలా రాఖీ కడితే మృగంలా వాడేసుకొని

- పోలీస్ శాఖలో వేధింపుల కలకలం
- మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య
- భూపాలపల్లిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సంగీత
- వరంగల్‌లోని సొంత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య



**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:**
అన్నయ్య అంటూ రాఖీ కడితే...మృగంలా మారి నన్ను శారీరకంగా వాడుకొని నా జీవితాన్ని నాశనం చేసి నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ ఓ మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకొని చనిపోయిన మిగతా 2లో..

# రైతుకు కొండంత అండ

- రైతు సంక్షేమమే ధ్యేయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ.500 బోనస్ చెల్లింపు
- రైతుల ఖాతాల్లో త్వరగా పంట చెల్లింపులు జమ
- నేలకొండపల్లిలో ప్యాక్స్ నాచేపల్లి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలు రైతుల పక్షపాత ప్రభుత్వంగా నిరుద్యోగ యువతకు అండదండలుగా మహిళలకు తోబుట్టువులా ప్రతి ప్రాంతానికి అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయిన పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

ఆనాటి పాలకులు వరి వేస్తే ఉరి అనే ఆంక్షలకు భిన్నంగా నేడు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వెనువెంటనే ఖాతాలలో నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు.

గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుంటే మన ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే 21 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి 25 లక్షల మంది రైతన్నలకు రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు క్రింద 10 వేలు అందిస్తే మనం రైతు భరోసా క్రింద 12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న గోదాముల కంటే 200 శాతం అధికంగా నిర్మాణం చేసేందుకు కార్యాచరణ చేపట్టామని ప్రైవేటు రంగానికి దీటుగా రైతన్నల కోసం ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తుందని త్వరలోనే ఇవి రైతులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అధికంగా మొక్కజొన్న పంట ఉందని పాలేరు నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఆరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఖమ్మం మిగతా 2లో..

# నకిలీ విత్తనాలపై కొరడా

- కట్టడికి పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, అక్షిత ప్రతినిధి:**
జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన విత్తనాల విక్రయదారులు, మండల వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారుల అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ, నాణ్యతలేని, గడువు ముగిసిన, చట్టవిరుద్ధంగా తయారు చేసి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తన వ్యాపారులు తమ స్టాక్‌లకు సంబంధించిన మిగతా 2లో..



# పక్షం రోజుల్లో డయాలసిస్ సెంటర్

- 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యే వరకు ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు
- ఆసుపత్రిలో వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలి
- పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్ ఘనపూర్, అక్షిత న్యూస్:**
జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో 20లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే యూనిట్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్స్ రే యూనిట్ పని తీరును డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో..

# ధరిత్రి...ప్రకృతిని పరిరక్షించాలి

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి
- " అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం" సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:**
సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కారణంగా ధరిత్రితో పాటు, ప్రకృతి పెను విపత్తును ఎదుర్కొంటున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని

ప్రతి ఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.



" అంతర్జాతీయ మాతృ భూమి" దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని కేంద్రీయ విద్యాలయ వద్ద ఆయన జండా ఊపి ప్రారంభించారు.

అనంతరం విద్యార్థులు, మీడియాను మిగతా 2లో..

# ధరిత్రి...ప్రకృతిని పరిరక్షించాలి

మొదటి పేజీ తరువాయి..

ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల ప్రపంచం పెను ప్రమాదంలో చిక్కుకుందని, దీనివల్ల వాతావరణ, జల, భూమి కాలుష్యాలు ఏర్పడుతున్నాయని అన్నారు. మానవ తప్పిదాలు, వివాదాల వల్ల మనుషులతో పాటు, జంతుజాలానికి కూడా ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం అనంతరం డీకంపోస్టు చేయకపోవడం వల్ల ఇది భూమితోపాటు, ప్రకృతిని నాశనం చేస్తున్నదని, దీని నుండి బయట పడేందుకు

ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలు నాటి దరిత్రిని సంరక్షించు కోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, ఒక వేళ వాడినట్లైతే తిరిగి దానిని




వినియోగించడం, రీసైకిల్, చేయడం వంటి వాటిపై దృష్టి సారించాలని, ఈ నినాదం ప్రతి గృహానికి వెళ్లేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అప్పుడే మనం భూమిని, ప్రకృతిని కాపాడగలుగుతామని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం లో భాగంగా ప్రతి ఒక్కరూ బయటికి,లేదా మార్కెట్ కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా కాటన్ చేతి



సంచులు వాడాలని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కు బదులు స్టీల్ లేదా మట్టి బాటిల్స్ వాడడం, ప్లాస్టిక్ మెటీరియల్ వాడకుండా చూడాలని, ఈ విషయంపై అన్ని చోట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా అన్నిచోట్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రకృతిని కాపాడే అంశంపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. "అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవం" సందర్భంగా ప్రతి ఒక్కరు భూమికి ప్రతిరూపమైన అమ్మను గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని, అప్పుడే మనం అనుకున్న అందమైన జీవితాన్ని గడపగలుగుతామన్నారు. డిఎఫ్ ఓ రాజశేఖర్, జిల్లా యువజన ,క్రీడల అభివృద్ధి శాఖ అధికారి మహమ్మద్ అక్బర్ అలీ, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి తదితరులు ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ర్యాలీకి హాజరైన వారందరి చేత "అంతర్జాతీయ మాతృభూమి దినోత్సవ" ప్రతిజ్ఞను చేయించారు. అంతేకాక అంతర్జా తీయ మాతృభూమి దినోత్సవం పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

# పక్షం రోజుల్లో డయాలసిస్ సెంటర్

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 45కోట్లతో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించడం జరిగిందని ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. 31డిసెంబర్ 2026వరకు 100పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేసి ఈ నియోజకవర్గం ప్రజలకు 2027నూతన సంవత్సర కానుకగా అందించాలినేదే నా సంకల్పంగా పని చేస్తున్నానని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న ఏరియా హాస్పిటల్లో ఎక్స రే యూనిట్ లేదు. దయాల సిస్ సెంటర్ కూడ లేదని, గతంలో మంజూరు అయినా డయాలసిస్ సెంటర్ సరియైన వసతులు లేకపోయేసరికి జఫర్ గడ్ షిఫ్ట్ చేయడం జరిగిందని అన్నారు దయాలసిస్ సెంటర్ జఫర్ గడ్ లో బాగా పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఎక్స్ రే యూనిట్ లు ఉన్నాయి కానీ ఒక్క ఘనపూర్ లోనే లేదని నేనే ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి రూ.25లక్షలతో ఎక్స రే మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఎక్స్ రే యూనిట్ పని చేయడానికి కావాల్సినా అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు ఉన్నాయని ఎక్స్ రే యూనిట్ ను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఆరోగ్య శ్రీ సీఈఓ వెస్ట్ బెంగాల్ ఎన్నికల్లో ఉన్నారని ఆయన రాగానే 15 రోజుల లోపే ఘనపూర్ ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యే వరకు అన్ని రకాల వైద్య సేవలు ఏరియా ఆసుపత్రిలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఏరియా ఆసుపత్రిలో ఆపేరేషన్ థియేటర్ కు సంబంధించిన సామాగ్రి వచ్చిందని త్వరలోనే ఆపరేషన్ థియేటర్ ను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ ఏరియా ఆసుపత్రిలో అన్ని విభాగాలకు



సంబంధించిన అన్ని డాక్టర్లు ఉన్నారని ఎక్స్ రే, ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ సెంటర్ ఇవ్వన్ని కూడ పని చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.హాస్పిటల్ పరిసరాలు లోపల బయట పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానికి మున్సిపల్ చైర్మన్ , కమిషనర్ సహకరించలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఇన్ టైమ్లో హాస్పిటల్కు వచ్చేలా చూసుకోవాలని ఆదేశిం చారు. 24గంటలు పని చేసే హాస్పిటల్లో అందరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి గాని, కలెక్టర్ దృష్టికి గాని తీసుకెలేతే వెంటనే ప్రజకు మెరుగైన సేవలు అందించేలా చూస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ లో కాలేజీలో ఏంఎల్టి, ఏఎన్ఏం కోర్సులు ఏర్పాటు చేయిస్తే పిల్లలకు చదువుకు ఉపయోగ పడుతుందని అలాగే ట్రైనింగ్ కూడా హాస్పిటల్ లో చేసుకావొచ్చని అన్నారు.వీలుఅయితే ఈ విద్య సంవత్సరంలోనే ఎంఎల్టీ, ఏఎనెం కోర్సులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, వైద్య అధికారులు, వైద్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నయ్యలా రాఖీ కడితే మృగంలా వాడేసుకొని

మొదటి పేజీ తరువాయి..

ఘటన ఇప్పుడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలకలం సృష్టిస్తోంది. భూపాలపల్లి జిల్లాలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న సంగీత... మంగళవారం వరంగల్ నగరంలోని తన నివాసంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తు చేపట్టిన పోలీసులకు సంగీత రాసిన సూసైడ్ నోట్ లభించింది... ఆ సూసైడ్ నోట్లో ఓ కానిస్టేబుల్ పేరును ప్రస్తావిస్తూ అతని వల్లే ఆత్మహత్య చేసుకొని చనిపోతున్నానని రాసి పెట్టింది... అన్నా అని రాఖీ కడితే నన్ను శారీరకంగా వాడుకొని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని,ఆ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సంగీత తెలిపారు.నా చావుతో అయిన ఆ వ్యక్తికి శిక్ష పడాలని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. మరింత లోతుగా దర్యాప్తు చేపడితే అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది.

# రైతుకు కొండంత అండ

మొదటి పేజీ తరువాయి..

రూరల్ మండలంలో మరొక సెంటర్ ఓపెన్ చేయాలని మంత్రి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ ఆర్డీఓ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు సంబంధిత అధికారులు సెంటర్ ఇంచార్జీ బి. అశోక్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలపై కొరడా

మొదటి పేజీ తరువాయి..

రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గడువు ముగిసిన విత్తనాలను దుకాణాలు మరియు గోదాముల నుంచి తక్షణమే తొలగించాలని ఆదేశించారు. ప్రతి విత్తన సంచిపై ప్యాకింగ్ తేదీ, గడువు, ఎక్స్పైరీ తేదీ, సరఫరా సంస్థ పేరు మరియు చిరునామా స్పష్టంగా ఉండాలని తెలిపారు. ఈ వివరాలు లేని విత్తనాలను నకిలీగా పరిగణించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి మండలంలో టాస్క్ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విత్తన దుకాణాలను తనిఖీ చేసే బాధ్యత అప్పగించామని తెలిపారు. వ్యాపారులు తక్షణ లాభాల కోసం రైతులను మోసం చేయకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసే జిఓలను పరిశీలిస్తూ వాటికి అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఎరువుల వ్యాపారులు రైతులకు ఎరువుల సముచిత వినియోగంపై అవగాహన కల్పించాలని, యూరియా వంటి ఎరువులను పరిశ్రమల వంటి ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించినట్లయితే సమాచారం ఇవ్వాలని కోరారు. అటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే నిషేధిత పరాక్వాట్ గడ్డి మందును అమ్మవద్దని అన్నారు.అలాగే అన్ని వ్యాపారులు



తమ ట్రేడ్ లైసెన్సులను పునరుద్ధరించుకుని దుకాణాల్లో స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ వివరాలను తరచుగా నవీకరించాలని, రికార్డులు, వాస్తవ స్టాక్ మధ్య వ్యత్యాసాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎప్పుడైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలలో నకిలీ విత్తనాల విక్రయదారులపై అనేక కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం భూత్పూర్లో 1,343 గడువు ముగిసిన విత్తన సంచులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జడ్చర్లలో కూడా నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

రైతులను మోసం చేస్తూ నకిలీ లేదా గడువు ముగిసిన విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై పీడీ చట్టం కింద కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న చింతకుంట మరియు దేవరకద్ర మండలాల్లో కొందరు వ్యాపారులు లూజ్ విత్తనాలు విక్రయించిన ఘటనలు వెలుగుచూశాయని తెలిపారు. ఇటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకటేష్, జిల్లా రవాణా శాఖ అధికారి రఘు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్‌కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు

## హామీలను అమలు చేయాలి : జేఏసీ నాయకుల డిమాండ్

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెతో షాద్ నగర్ డిపోలో బస్సులు డిపోకే పరిమిత మయ్యాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గతంలో పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.

### డిపో నుంచి బస్సులు బయటకు పంపేయత్నం

డిపోలో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ డ్రైవర్ల ద్వారా పోలీసుల బందోబస్తు మధ్య పంపే ప్రయత్నం చేశారు. బయటికి వెళ్తున్న బస్సులను ఆర్టీసీ ఉద్యోగులు అడ్డగించారు.

# ఖమ్మం నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-చర్చికాంపౌడ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి**

**-ప్రకాష్ నగర్, చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జి ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్ ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జల ప్రస్తుత పరిస్థితి మరమ్మత్తుల అవసరం ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

చర్చి కాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి



వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సేవలో ముందున్న మామిడిపల్లి గ్రామ సర్పంచ్

**కష్టకాలంలో ముందుకొచ్చి బాధిత కుటుంబానికి భరోసా**

**ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మానవతామూర్తి**

**మామిడిపల్లి గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్**



**నాగారం అక్షిత న్యూస్:** మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో మానవతా సేవలో ముందున్న గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్. బాధిత కుటుంబానికి అండగా నిలిచి గ్రామంలో ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలించిన మానవతా సేవ, గ్రామానికి చెందిన పేరాల యాదయ్య భార్య పేరాల సైదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గుండె ఆపరేషన్ చేయించుకోవలసి రావడంతో, వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి సందర్భంగా, గ్రామ సర్పంచ్ స్వయంగా బాధితురాలిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రూ.6000/-ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ మామిడిపల్లి గ్రామ ప్రజలు అందరూ పార్టీలకతీతంగా నాకు కుటుంబ సభ్యులు లాంటివారని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం లేదా ఆర్థిక ఇబ్బంది వచ్చినప్పుడు వారికి అండగా నిలబడడం నా బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. పేరాల సైదమ్మ అనారోగ్యంతో గుండె ఆపరేషన్ చేయించుకోవలసి రావడం తెలిసి నాకు చాలా బాధ కలిగిందని, ఆమె త్వరగా కోలుకొని, ఆరోగ్యంగా తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ముందుండి సహాయం చేయడం గ్రామపంచాయతీ ధర్మం అని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో మనం అందరం కలిసి బాధిత కుటుంబాలకు తోడ్పడే వారికి ధైర్యం కలుగుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని అన్నారు. గ్రామ ప్రజల పట్ల అపారమైన ప్రేమ, బాధ్యతతో పనిచేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుండెబోయిన సతీష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కనుకు ఉమారాణి, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు పేరాల ఈశ్వర్, పేరాల శిరీష, పేరాల సైదులు, ఇరుగు శిరీష సతీష్, దుబ్బ లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుద్ద వాగులో ఇసుక ర్యాంప్ ఏర్పాటు దిశగా చర్యలు

**ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైన్లు, భవనాల కోసం ఇసుక అందుబాటుపై అధికారుల సంయుక్త పరిశీలన**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు భైంసా మండలం వాటోలి గ్రామం శివారులోని సుద్ద వాగులో ఇసుక ర్యాంప్ ఏర్పాటుకు సంబంధించి అధికారులు సంయుక్తంగా



స్థల పరిశీలన నిర్వహించారు. మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ మరియు భూగర్భ శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు, కొత్త గృహ నిర్మాణం చేస్తున్న ప్రజలు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, భవనాల నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను సులభంగా, తక్కువ ధరకు అందుబాటులోకి తీసుకురావడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు వాగులో ఉన్న ఇసుక నిల్వలు, తవ్వకాల సాధ్యత, రవాణా సౌకర్యాలు, ప్రజలకు సరఫరా చేసే విధానంపై సమగ్రంగా పరిశీలించారు. అనంతరం నాలుగు శాఖలకు చెందిన అధికారులు కలిసి సమగ్ర నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపించినట్లు వెల్లడించారు. మైనింగ్ శాఖ ఆర్ఐ ఆనంద్, భైంసా తహసీల్దార్ కార్యాలయానికి చెందిన రూరల్ ఆర్ఐ దత్తు మాట్లాడుతూ, నివేదిక ఆధారంగా త్వరలో వాటోలి గ్రామ శివారులోని సుద్ద వాగులో ఇసుక ర్యాంప్‌ను ప్రజల అవసరాల కోసం అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

ఈ పరిశీలనలో భైంసా ఇరిగేషన్ శాఖ జూనియర్ అసిస్టెంట్ గిరాహన్ కుమార్, భూగర్భ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ వంశీతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి

**ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతు పలికిన, సిపిఐ సిపిఎం, కెవిపిఎస్**

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కల్వకుర్తి డిపో వద్ద జరిగిన సమ్మె కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలుగా వస్తున్న ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. ఆర్టీసీలోని మహిళా కార్మికుల సమస్యలు పరిష్కరించటం కోసం ప్రయత్నం చేయలేదు గాని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఓట్ల కోసం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికి ఆర్టీసీకి చెల్లించాల్సినటువంటి బకాయిలు చెల్లించటం లేదు.

2021-2025 పే స్కేల్ ప్రకటించడం లేదు, 2017 పే స్కేల్ ఏరియర్స్ చెల్లించడం లేదు, రిటైర్డ్ అయిన కార్మికులకు వారికి రావాల్సిన బకాయిలు ఇవ్వడం లేదు. తెలంగాణ ఏర్పడిన నాటికి 52,000 మంది కార్మికులు ఉంటే ప్రస్తుతం 39 వేల మంది కార్మికులు సంస్థలో పనిచేస్తున్నారు. కొత్త రిక్రూట్మెంట్స్ లేక ఉన్న వారిపై పని భారం పడుతుంది. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అద్దె బస్సులు,విద్యుత్ బస్సులులో పనిచేసే డ్రైవర్లకు చట్టబద్ధమైనటువంటి సౌకర్యాలు పిఎఫ్, ఈఎస్ఐ ,పనిగంటలు లాంటివి అమలు కావడం లేదు కావున కార్మికులంతా సమ్మెలో కలిసికట్టుగా పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అదేవిధంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సమ్మె విరమింప




చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి. ఆంజనేయులు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశు రాములు, ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు రవీందర్, జగదీశ్వర్, శేషమ్మ, అనిత, రాధాకృష్ణ నాగయ్య ,రామచంద్రయ పరిపూర్ణం శ్రీనివాసులు దేవయ్య ప్రజానాట్యమండలి కళాకారుడు జగన్ తదితరులు పాల్గొన్నారుద.

# డిపిఆర్ఓ ప్రేమలతను కలిసిన మాల జర్నలిస్టులు

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా (డిపిఆర్ఓ) అదనపు బాధ్యతలు చేపట్టిన బావండ్లపల్లి ప్రేమలతను బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాల జర్నలిస్టు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ప్రేమ లతకు బోకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలపై అక్రిడిటేషన్ కార్డుల జారీ పై చర్చించారు.



అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ అందుతుందని సమస్యలు తలెత్తకుండా అర్హత మేరకు అందరికీ నిబంధనల మేరకు అక్రెడిటేషన్‌లు అందుతాయని డీపీఆర్వో,అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టు పరపతి సంఘం కార్యదర్శి బండి రవి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శివ టిడబ్ల్యూ జెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్ సీనియర్ రిపోర్టర్లు బందేల క్రిష్ణ, సోటాల హరినాద్, తరాల రవితేజ పాల్గొన్నారు.

### పోషణ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో

# ప్రీ స్కూల్ మేళా, గ్రాడ్యుయేషన్ డే

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ దుర్శేడ్ సెక్టార్ లెవెల్ లో పిల్లలకు ప్రీ స్కూల్ మేళా, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ సబిత హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆమె






మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు చాలా చురుకుగా ఉంటారని, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలలో బ్రెయిన్ డెవలప్మెంట్ ఎక్కువగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీ స్కూల్ కార్యక్రమాల వల్ల పిల్లలు శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగం పడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో విద్యను బోదించడం జరుగుతుందన్నారు. నగర పాలక సంస్థ 3 వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ సాధినేని లావణ్య మునిందర్ మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు గర్భిణీలు,బాలింతలు ఉపయోగించుకోవాలన్నారు. అంగన్వాడీలో పిల్లల నమోదు పెరగడానికి తన వంతుసహకారం ఉంటుంన్నారు.ఈ కార్యక్రమంలో పి అండ్ జి ప్రతం మాస్టర్ ట్రయినర్ రాజేందర్ పిల్లలకు ఐదు అభివృద్ధిల గురించి తల్లితండ్రుల సమక్షంలో ఆట పాటల ద్వారా పిల్లల నేర్చుకున్న అభివృద్ధిపై అంచనా వేసి రిపోర్ట్ కార్డ్స్ అందించడం జరిగింది. అంగన్వాడీ టీచర్స్ పిల్లలతో పాటలు నృత్య ప్రదర్శన చేపించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రాజమణి, రాజేశ్వరి, పి అండ్ జి ప్రతం మాస్టర్ ట్రయినర్ రాజేందర్, బిసి సతీష్, అంగన్వాడీ టీచర్స్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.





# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ " పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

భూమి మనకు ఇచ్చిన సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం మన అందరి లక్ష్యం అన్నారు. భవిష్యత్ తరాలకి మానవ మనుగడ సురక్షితంగా ఉండాలంటే.. పర్యావరణాన్ని సంరక్షించడం మన కర్తవ్యం" అని తెలిపారు.

ప్రతి వ్యక్తి చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ వంటి చర్యల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధరిత్రి దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, అటవీ అధికారులు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ప్రతిభతో మెరిసిన మైనార్టీ గురుకుల ఖమ్మం గర్ల్స్-1 విద్యార్థినులు

### -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందనలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం రాపర్తి నగర్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల (గర్ల్స్-1) విద్యార్థినులు 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని ప్రశంసించారు.

ఎంపీసీ విభాగంలో షేక్ రఫీక రూప 466/470 మార్కులు సాధించి ప్రతిభను చాటుకోగా ఫర్జీన్ ఫిర్దౌస్ 985/1000 మార్కులు సాధించి విశిష్ట స్థానం పొందింది. బైపీసీ లో అఫ్రోజ్ సనా 435/440 మార్కులు సాధించి ప్రతిభను నిరూపించగా కుసుమ 974/1000 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించింది.తమ కళాశాలలో మొదటి మరియు ద్వితీయ సంవత్సరంలో 155 విద్యార్థినులకు గాను 123 మంది "ఎ" గ్రేడులు సాధించారని ఈ విజయాల పట్ల ఆనందం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల గతంలో మంత్రి




కళాశాలకు డిజిటల్ మానిటర్లు ఇవ్వడం వలన ఉత్తమ ఫలితాలకు తోడ్పడిందని అలాగే విద్యార్థినుల కృషి అధ్యాపకుల నిబద్ధత జిల్లా అధికారుల ప్రోత్సాహం తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థినులు ఇలాగే ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన అందరు విద్యార్థినులకు మంత్రి కళాశాల ప్రిన్సిపల్ సిబ్బందికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

## నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

# సంక్షేమ వారోత్సవం...

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో సంక్షేమ వారోత్సవం నిర్వహించారు. బుధవారం నగరంలోని కాశ్మీర్ గడ్డ ఉమెన్స్ డిగ్రీకళాశాల సమీపంలో గల ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ లో ప్రత్యేక పారిశుధ్య పనుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్ పరిసరాలను తనిఖీ చేసి పరిశీలించారు. హాస్టల్ విద్యార్థుల గదులతో పాటు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పారిశుధ్య కార్మికులు సిబ్బందితో కలిసి పరిశుభ్రత పనులను నిర్వహించారు. చెత్తాచెదారం, కలుపు మొక్కలు తొలగించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని హాస్టల్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో పెరిగినప్పుడే చదువుపై శ్రద్ధ చూపగలరన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నగరంలోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టల్లలో పరిశుభ్రత పనులు చేపట్టామన్నారు. వెల్ఫేర్ హాస్టల్స్ అధికారులు, సిబ్బంది హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని




ఆదేశించారు. హాస్టల్ నిర్వహాక సిబ్బంది విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, వెటర్నరి అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, ఎంహెచ్ ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్లు శ్యామ్ రాజ్, అనిల్, ఎస్సై వెంకన్న, హాస్టల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె ఆగదు

**- ఆర్టీసీ జేఏసీ**

**గద్వాల ,అక్షిత న్యూస్:** ఆర్టీసి రక్షణ కోసం, సమస్యల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఏప్రిల్ 22 మొదటి డ్యూటి నుండి జరుగు సమ్మె జయప్రదం చేయాలని గద్వాల ఆర్టీసీ జేఏసీ నాయకులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ జేఏసీ నాయకులు సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.

2021 వేతన సవరణ 30% ఫిట్మెంట్ తో అమలు చేయాలి. 2025 వేతన సవరణ అమలు చేయాలి మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ప్రతినెల 400 కోట్లు ఆర్టీసికి ఇవ్వాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి / బెడ్ విన్నర్ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలి.

ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి.

ఆర్టీసి ఉద్యోగులపై పనిభారాలు తగ్గించాలి/కండక్టర్ డైవర్లపై కేఎంపిఎల్ ఈపీకే వేధింపులు మానుకోవాలి. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొని ఆర్టీసికి ఇవ్వాలి / ఆర్టీసి స్థలాలను ఈవీ బస్సులకు ఇవ్వరాదు. అద్దె బస్సులను, అద్దె బస్సుల డ్రైవర్లను ఆర్టీసిలో విలీనం చేసుకోవాలి (గతంలో మాదిరిగా జాతీయం చేసుకోవాలి) గ్రేటర్ హైదరాబాద్ జోన్లో పనిచేస్తున్న సిబ్బందిని కరీంనగర్ జోన్, హైదరాబాద్ జోన్లకు బలవంతగా బదిలి చేసే ఉత్తర్వులను రద్దు చేయాలి / 2019సమ్మె కాలంలో నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలి మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.

కార్మిక ఐక్యత వర్ధిల్లాలి. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి / అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలి. రిటైరైన ఉద్యోగుల బకాయిలను అన్నిటినీ చెల్లించాలి/చెల్లించటంతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్లతో వారు సమ్మెకు దిగినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పరమేశ్వరయ్య భాస్కర్ ఆర్ఎన్ రెడ్డి ప్రసాద్ కెవి చారి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ వ్యవస్థ అంతానికి పోరాటమే మార్గం

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలి**

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:** దోపిడీ, పీడన లేని సమాజం కోసం నిరంతరం పోరాడటమే సిపిఐ (ఎంఎల్) లక్ష్యమని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం వెలిదండ గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, కనకారావు మాట్లాడుతూ.. 1969లో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, పీడిత ప్రజల పక్షాన ఈ పార్టీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. లెనిన్ జయంతి రోజునే పార్టీ పురుడుపోసుకోవడం విశేషమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వారు పూర్తి మద్దతు ప్రకటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి



కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, గ్రామ సర్పంచ్ చేన్నగాని సాంబయ్య, చింతమళ్ళ అంజయ్య, అరుణోదయ నాయకులు గండు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: హెచ్ఎం వీరబాబు

**కల్మలచెరువులో ఘనంగా 'జయశంకర్ బడిబాట' కార్యక్రమం**

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి:**

పిల్లల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలే బంగారు బాటలని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కల్మలచెరువు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు పిలుపునిచ్చారు. బుధవారం గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో 'జయశంకర్ బడిబాట'కార్యక్రమాన్ని గ్రామ ప్రథమ పౌరుడు (సర్పంచ్) బచ్చలకూరి శ్రీనుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వ హించిన అవగాహన ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులను వివరించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో నాణ్యమైన విద్య. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ.

రుచికరమైన, శుచికరమైన మధ్యాహ్న భోజన వసతి. విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన వాతావరణంలో విద్యాబోధన గురించి గ్రామంలోని వీధివీధినా తిరుగుతూ ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలను సాధిస్తున్నాయని, ఈ అవకాశాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుకూరి కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# ఉచిత వైద్య శిబిరం

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ నగరంలోని దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారము టీబి ముక్తి భారత్ అభియాన్ రెండో విడత లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. భరత్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాలు అలసట తలనొప్పి జ్వరము రాత్రిపూట చెమటలు పట్టడం ఆకలి మంద గించడం వంటి లక్షణాలున్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి వైద్య సేవలు సలహాలు సూచనలు పాటించాలని కోరారు. వైద్య శిబిరంలో 235 మందికి రక్త పూత పరీక్షలు నిర్వహించి అందులో 104 మందికి డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ఫుల్లీ కంప్యూటర్ చెస్ట్ ఎక్సరే పరీక్షలు నిర్వహించారు.

ఈ శిబిరంలో టీబి నియంత్రణ విభాగం నరేష్ రంజిత్, అర్బన్ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జన్ను కోర్నెలు,ఫార్మసీ ఆఫీసర్ సంఘ అనిల్ కుమార్ ఏఎన్ఎంలు జ్యోతి శోభ అమృత నిహారిక సర్వత్ సుల్తానా కాల్వల కుమార్ ఆశ కార్యకర్తలు సుమలత మమత గీత ప్రమీల పరిమళ శోభ పూలమ్మ సంధ్య శ్రీవాణి ఆడపు జ్యోతి జన్ను బుచ్చయ్య మేధా నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట్ సందర్శన

**అధికారులతో సమీక్ష సమావేశం**

**పాల్గొన్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, పలువురు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలంలోని యాతాలకుంట గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ సందర్భంగా అధికారులతో కలిసి







సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రాజెక్ట్ పనుల గురించి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహాని బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,పరిసర మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

**ఆర్టీసి కార్మికులకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతుగా ఉంటుంది.**

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నానని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి వారికి అండగా ఉంటుందని.



ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించాలని. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను నివారించాలాని సమ్మె ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోయి అనుభవం లేని వారితో బస్సులు నడిపిండంతో కరీంనగర్‌లో ప్రమాదం జరిగిందని ఈ ప్రమా దంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని అనుభవం డ్రైవర్ లతో బస్సులు నడిపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చెయ్యాలని తెలంగాణ జాగృతి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం

**రైతులు ఆందోళన చెందవద్దు**

**మార్కెట్ చైర్మన్ భూక్యా భీమా నాయక్**

**వలిగొండ/ అక్షిత న్యూస్:** రైతు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని వలిగొండ, రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ అన్నారు. సందర్భంగా వలిగొండ మండలంలోని ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో తుర్కపల్లి (ఎం)నరసాపురం దుప్పల్లి వేములకొండ నర్సాయిగూడ లోతుకుంట, భూర్లగడ్డ వర్కట్ పల్లి టేకుల సోమారం రెడ్ల రేపాక గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శాతం లేకుండా మార్కెట్ తీసుకొచ్చినట్లయితే ఏ గ్రేడ్ రకానికి 2389 రూపాయలను బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలను చెల్లిస్తామని ఆయన తెలిపారు అదేవిధంగా రైతులు ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో





మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఆ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు ఏపిఎం అంజయ్య, సి సి లు అశోక్ రవీందర్, బాబు ఆయా గ్రామాల మహిళా సంఘం అధ్యక్షురాళ్ళు బట్టు పావని, జానమ్మ, మానస, దేవేంద్ర, వేల్పుల కొమురెల్లి కావటి అక్షిత కల్లూరి రమేష్, రాపోలు దేవ రాణి, సత్తమ్మ, రాములమ్మ, సునీత, ఎర్ర వసంత, నవనీత, రవళి, బిక్షమమ్మ, గంధ మల్ల వసుమతి ఉప్పలమ్మ, మాడుగుల నిర్మల, భాను రేఖ, షీలా రేణుక,కల్కూరి మౌనిక, రమాదేవి ఉమా, చేకూరి మల్లమ్మ లక్ష్మమ్మ ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.







# ఇంటర్ ఫలితాలలో జిల్లా టాపర్లను సన్మానించిన జిల్లా కలెక్టర్ హరిత

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** అద్యాపకుల కృషి విద్యార్థులు పట్టుదలతో చదివి ఇంటర్ ఫలితాలలో జిల్లాను మంచి స్థానంలో నిల బెట్టి జిల్లాకు మంచి పేరును తీసుకొచ్చారని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అద్వర్యంలో ఇంటర్ ఫలితాలలో జిల్లా టాపర్లుగా నిలిచినా విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి జిల్లా మాధ్యమిక విద్యా శాఖ అధికారి రాందాస్తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ 2026 ఫలితాలలో మారుమూల మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాదించి జిల్లాకు గర్వ కారణంగా నిలచారని అన్నారు. అద్యాపకుల కృషి విద్యార్థులు పట్టుదల , సమిష్టి కృషితో రానించారన్నారు. జైనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బై. పి. సి. విద్యార్థిని 967 మార్కులు సదించగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎం పి సి విద్యార్థి అఖిల్ సాయి వర ప్రసాద్ 984 మార్కులు , ప్రభుత్వ జూనియర్ కళాశాల బై పి సి ఉర్దూ మీడియం విద్యార్థిని శాభిన 881 మార్కులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల దాహేగాం సి ఇ సి విద్యార్థి ఎల్కరి సంతోష్ 936 మార్కులు మొత్తం 15 మంది విద్యార్థులు జిల్లా టాపర్ లుగా నిలిచిన వారికి శాలువల తో సన్మానం చేశారు.

ఈ కార్యక్రమములో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

# చిన్నారులలో పౌషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషన్ పక్వడా

**- సిడిపిఓ సుబ్బలక్ష్మి**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:**

చిన్నారులలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ సుబ్బలక్ష్మి తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ సెక్టార్ హెచ్ బి సి గోపాలపురం అంగన్వాడి సెంటర్ నందు సూర్యాపేట ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా చిరు ధాన్యాల ప్రయోజనాలు, వినియోగం, చిన్నారులకు కథలు, మెదడు పని తీరు,చిన్నతనం లోనే విద్యాభ్యాసం వంటి కార్యక్రమాలపై అవగాహన నేర్పించారు.ప్రతీ రోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరు ధాన్యాలు తీసుకోవడం వలన విటమిన్లు, ప్రోటీన్లు,ఖనిజ లవణాలు లభిస్తాయన్నారు. దీంతో రక్తవృద్ధి ఎదుగుదల,రోగ నిరోధక శక్తి పెరుగడంతోపాటు జీవక్రీయ మెరుగు పర్చడంతో శరీరం సమర్ధవంతగా పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మన్సూర్ బీ,ఫారూఖ్, సూపర్వైజర్ వీరమ్మ,అంగన్ వాడి టీచర్స్,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మోదీని విమర్శిస్తే సహించం..

**షాద్‌నగర్ బీజేపీ నేతలు**

**ఖర్గే వ్యాఖ్యలపై షాద్‌నగర్ బీజేపీ నేతల గర్జన**

**షాద్‌నగర్‌లో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చేపట్టిన కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పిలుపు మేరకు బుధవారం పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ చారి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ చౌరస్తాలో బిజెపి నాయకులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా బిజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ.. అహర్నిశలు దేశ సేవలో నిమగ్నమైన ప్రధానిపై ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజలు ఇలాంటి మాటలను ఎన్నటికీ సహించరని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ గుప్త మాట్లాడుతూ.. దేశ ప్రధానిని ఉగ్రవాదులతో పోల్చడం దేశద్రోహానికి సమానమని విమర్శించారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలు ఉండాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు తావుండకూడదని, అభివృద్ధి అంశాలపై చర్చకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, కౌన్సిలర్ ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, మోహన్ సింగ్, మల్చల మురళి, మంగ విజయ్, క్యామ మహేష్, సందీప్, బాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, కాసోజు శివ మరియు ఇతర బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# చాక్పల్లిలో ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం!

### కలెక్టర్ ఆదేశాలకు పట్టింపులేదు

### - ఎండలో కూలీలకు టెంట్లు, నీరు లేవు... ఫేస్ అటెండెన్స్‌తో గంటల తరబడి వేచి

**నిర్మల్, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండలంలోని చాక్పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుంటోందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలు ఎండకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులు సజావుగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, టెంట్లు, మెడికల్ కిట్లు, తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు కల్పించాలని స్పష్టంగా సూచించినప్పటికీ, సంబంధిత అధికారులు వాటిని అమలు చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

టీ.ఏ సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని కూలీలు విమర్శిస్తున్నారు. జాబ్ కార్డు జారీ ప్రక్రియలో కూడా అవినీతి జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వయస్సు నిబంధనలు పాటించకుండా 60 సంవత్సరాలు దాటిన వారిని, ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని కూడా పనులకు వినియోగిస్తున్నట్లు కూలీలు తెలిపారు. ఫేస్ క్యాప్చర్ అటెండెన్స్ విధానం కారణంగా ఉదయం 6 గంటలకు పనిస్థలానికి చేరుకున్న కూలీలు నెట్వర్క్ సమస్యలతో 3 నుంచి 4 గంటల వరకు వేచి



ఉండాల్సి వస్తోందని చెప్పారు. ఈ సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పని పూర్తైన తర్వాత కూడా ఫేస్ అటెండెన్స్ నమోదు కోసం మండుటెండలోనే కూర్చొని వేచి ఉండాల్సి వస్తోందని కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు డాక్టర్ బోగ శ్రావణి సంఘీభావం

**జగిత్యాల, అక్షితబ్యూరో:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజి ఆర్టీసీ) కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మరియు యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె కార్యక్రమంలో భాగంగా జగిత్యాల బస్ డిపో దగ్గర నిర్వహించిన సమ్మెలో పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఐతీ.బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించాలి...

కార్మిక యూనియన్లను తక్షణమే పునరుద్ధరించాలి...

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 90 పైగా డిపోల వద్ద కార్మికులు శాంతి యుతంగా నిరసనలు తెలుపుతారు. ప్రభుత్వం అధికారికంగా చర్చలకు పిలిచే వరకు సమ్మె కొనసాగుతుంది. ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని, కమిటీల పేరుతో సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రయాణికులకు కలిగే ఇబ్బందులకు ప్రభుత్వం మరియు యాజ మాన్యమే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్ర మంలో కార్మిక నాయకులతో పాటు జగిత్యాల పట్టణ 42వ కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, బిజెపి పట్టణ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆకస్మిక తనిఖీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపా యాలు, సిబ్బంది పనితీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.





ఆసుపత్రిలోని అన్ని వార్డులను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు.

వారికి అందుతున్న చికిత్స, మందుల పంపిణీ, ఆహారం పట్ల ఆరా తీశారు. అనంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా హాజరు రిజిస్టర్ ను ఆయన తనిఖీ చేశారు.






# సరస్వతి దేవి, మాజీ రాష్ట్రపతి శ్రీ. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర అక్షిత న్యూస్:**

సరస్వతి దేవి, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసిందని, ముఖ్యమంత్రి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకుని, విద్యపై అధిక దృష్టిని కేంద్రీకరించి, విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో నేను



ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, పలు పాఠశాలలను సందర్శించి మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు, అదేవిధంగా కాలినడకన వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ తో పాటు టై, బెల్ట్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. తదనంతరం జినుగురాల, డోకూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారం భించి, పలువురికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే..

# జగిత్యాల ఆర్టీసీ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

### మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, కౌన్సిలర్లు మరియు బి.ఆర్.ఎస్ శ్రేణులు.

**జగిత్యాల అక్షితబ్యూరో:** జీవన్ రెడ్డి మాట్లాడుతూ: ఆర్టీసీ కార్మికులకు ఈ పరిస్థితి రావటం బాధాకరం.. ఏ కార్మికుడు కూడా సమ్మెకు పోవాలని కోరుకోడు.. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకు అండగా నిలిచింది ఆర్టీసీ కార్మికులు, గతంలో కేసీఆర్ పెద్ద మనసుతో ఆర్టీసీ సంస్థను ప్రభుత్వం లో విలీనం చేస్తాను అని తెలిపినారు. కానీ అంతలోనే ఎన్నికలు రావడం జరిగింది. ఈ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఆర్టీసీ కార్మికులకు అన్ని రకాలుగా ఆదుకుంటాం అని తెలిపింది. ఈ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. మహాలక్ష్మి పథకం అమలు అవుతుంది, అంటే దానికి కారణం ఆర్టీసీ సంస్థ. 5 డి.ఎ లు పెండింగ్‌లో ఉన్నాయి

2021,2025 పి ఆర్ సి అమలు చేయాలి. ఆర్టీసీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది

బస్ ల సంఖ్య పెంచకుండా మహిళలకు మహాలక్ష్మీ పథకాన్ని నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి మెనిఫేస్టో, ఎన్నికల ప్రణాళికను ప్రభుత్వం చదువుకోవాలి..సమ్మె పరిష్కారం లభిస్తుంది అనుకున్నాం

మీరు తీసుకున్న నిర్ణయం గొప్పది, మేము మీకు అండగా ఉంటాం, తోడుగా ఉంటాం.

ఆర్టీసీ సంస్థకి నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే విధంగా అపాయింట్ డే ప్రకటించాలి. ఈ ప్రభుత్వంలో సమ్మె అనివార్యం అయినది